తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
20 జనవరి 2025
సంపుటి : 209
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇండ్లు

- గృహనిర్మాణ శాఖను పునరుద్ధరించాం
- ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి

-హైదరాబాద్
'కూడు, గూడు, గుడ్డ గరీబీ హటావో' నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువయ్యారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ -మిగతా 2 లో

## హైదరాబాద్ లో భారీ



# ఐటీ పార్క్

### రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం



- హైదరాబాదు కు రానున్న అతిపెద్ద కంపెనీ..
- పెట్టుబడులకు ముందుకొచ్చిన క్యాపిటల్ ల్యాండ్ సంస్థ
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు
- క్యాపిటల్‌ల్యాండ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్
హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి పెట్టేందుకు సింగపూర్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ముందుకొచ్చింది. రాష్ట్రంలో రూ.450 కోట్లతో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేస్తున్నట్టు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ప్రకటించింది. ఆ దేశంలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి -మిగతా 2 లో



## ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది

### మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ

-న్యూఢిల్లీ
ఈసారి రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనదని ప్రధాని మోడీ అన్నారు. ఆదివారం మన్‌కీ బాత్ 118వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ రిపబ్లిక్ డే -మిగతా 2 లో

## షరతులు లేకుండా

# రైతు భరోసా



- గ్రామసభల్లోనే లబ్దిదారుల ఎంపిక
- ఎలాంటి అపోహలకు తావులేదు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం
వ్యవసాయ యోగ్యమైన రైతుల భూములకు ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరానికి 12 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందించబోతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో రూ.1.56 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక -మిగతా 2 లో



## కుంభమేళాలో అగ్ని ప్రమాదం

### సెక్టార్ 19లో పేలిన రెండు సిలిండర్లు

ప్రయాగ్‌రాజ్
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న కుంభమేళాలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. కుంభమేళాలోని సెక్టార్ 19లో రెండు సిలిండర్లు -మిగతా 2 లో

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో 719 మంది అభ్యర్థులు




- కేజ్రీవాల్ స్థానంలో అత్యధికంగా పోటీ

న్యూఢిల్లీ
దేశ రాజధాని ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పోటీ చేస్తున్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉప సంహరణ -మిగతా 2 లో



## రుణమాఫీ కాలే.. రైతుభరోసా రాలే

-రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలె
-కాంగ్రెస్ ఏడాది పాలనలో 402 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు

హైదరాబాద్
కాంగ్రెస్ ఏడాది పాలనలో రాష్ట్రంలో 402 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రైతులకు -మిగతా 2 లో



## ట్రంప్ ప్రమాణస్వీకార వేళ హోరెత్తిన నిరసనలు

- వాషింగ్టన్‌లో భారీ ప్రదర్శన
- ఇతర నగరాలలో కూడా ఆందోళనలు
- 'ట్రాన్స్ లైవ్స్ మ్యాటర్', 'స్టాండప్-ఫైట్ బ్యాక్', ట్రస్ట్ బ్లాక్ ఉమెన్', ఉరు కాంట్ బి సైలెంట్' అంటూ నినాదాలు

వాషింగ్టన్:
అమెరికా 47వ అధ్యక్షుడుగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపడుతున్న తరుణంలో వాషింగ్టన్ నగరం నిరసనలతో హోరెత్తింది. ట్రంప్ విధానాలను నిరసిస్తూ వేలాది మంది -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# హైదరాబాద్ లో భారీ ఐటీ పార్క్

(మొదటి తరువాయి)

ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందంతో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కంపెనీ నిర్ణయం తీసుకుంది. 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయ పడ్డారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలు ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. కంపెనీ ఇండియా ట్రస్ట్ మేనేజ్‌మెంట్ సీఈవో గౌరీశంకర్ నాగభూషణం మాట్లాడుతూ రేవంత్ సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిర వృద్ధి చెందుతోందనీ, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ టెక్ పార్క్ (ఐటీపీహెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలో అందుబాటులోకి రానుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతు భరోసా

(మొదటి తరువాయి)

ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరి చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, లబ్దిదారులను గ్రామ సభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారని, ఎలాంటి అపోహలు, అనుమానాలు చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటారని, గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారన్నారు. లిస్ట్‌లో పేర్లు రానివారికి అక్కడే సమస్య పరిష్కరిస్తారని క్లారిటీ ఇచ్చారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మండలంలో ఉన్న చెరువులు అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టామన్నారు. మండలంలో టూరిజం అభివృద్ధితో స్థానిక ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ట్రంప్ ప్రమాణస్వీకార వేళ హోరెత్తిన నిరసనలు

(మొదటి తరువాయి)

ప్రజలు భారీ ప్రదర్శన నిర్వహించారు. 'ట్రాన్స్ లైవ్స్ మ్యాటర్', 'స్టాండప్%ౌ%ఫైట్ బ్యాక్', ట్రస్ట్ బ్లాక్ ఉమెన్', 'ఉరు కాంట్ బి సైలెంట్' అంటూ వారంతా నినాదాలు చేశారు. 'సఖి ఫర్ సౌత్ ఆసియా సర్వైవర్స్' సహా పలు స్వచ్ఛంద సంస్థలు పీపుల్స్ మార్చ్ పేరిట నిరసన చేపట్టాయి. పీపుల్స్ మార్చ్‌ని గతంలో ఉమెన్స్ మార్చ్ అని పిలిచే వారు. 2017 నుంచి ప్రతి సంవత్సరం ఇది జరుగుతోంది. ట్రంప్ వ్యతిరేక పోస్టర్లు, బ్యానర్లను ప్రదర్శించిన నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టెస్లా యజమాని ఎలన్ మస్క్ సహా ట్రంప్ సన్నిహిత మద్దతుదారులను కూడా వారు వదిలిపెట్టలేదు. 2017 జనవరిలో ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు సైతం వీరు ఇదే రకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు.



నగరంలోని మూడు వేర్వేరు పార్కుల నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శనలు లింకన్ మెమోరియల్ సమీపాన కలిసిపోయాయి. 'ఫాసిజానికి తలవంచబోమని సమాజానికి చాటిచెప్పేందుకే భారీ ప్రదర్శన చేపట్టాం' అని పీపుల్స్ మార్చ్ తెలిపింది. ప్రమాణస్వీకారానికి ముందు అనేక కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ట్రంప్ ఇప్పటికే వాషింగ్టన్ చేరుకున్నారు. అదే సమయంలో నిరసన ప్రదర్శనలు జరగడం గమనార్హం. అబార్షన్ యక్షన్ నౌ, టైమ్ టు యాక్ట్, సిస్టర్‌సాంగ్, ఉమెన్స్ మార్చ్, పాప్యులర్ డెమొక్రసీ ఇన్ యాక్షన్, హర్రియట్స్ వైల్డెస్ట్ డ్రీమ్స్, ది ఫెమినిస్ట్ ఫ్రంట్ నౌ, ప్లాన్డ్ పేరెంట్‌హుడ్, ది నేషనల్ ఉమెన్స్ లా సెంటర్ యాక్షన్ ఫండ్, సియర్రా క్లబ్, ఫ్రంట్‌లైన్ వంటి స్వచ్ఛంద సంస్థలు ఈ ప్రదర్శనలో భాగస్వాములయ్యాయి. న్యూయార్క్, సియాటెల్, చికాగో వంటి ఇతర నగరాలలో కూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి. తాము మహిళలు, సమానత్వం, ఇమ్మిగ్రేషన్‌కు మద్దతుగా వచ్చామని బ్రిట్టానీ మార్టినెస్ అనే యువతి చెప్పారు. ట్రంప్ విధానాలు, విలువలపై నిరసనకారులు మండిపడ్డారు.

# రుణమాఫీ కాలే.. రైతుభరోసా రాలే

(మొదటి తరువాయి)

శాపంగా మారాయని పేర్కొన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందనీ, వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలే అందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. 24 గంటలు గడవకముందే రుణభారంతో ఆదిలాబాద్‌లో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని అన్నారు. "కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షోభంలోకి నెట్టారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగి పోతున్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పుల పాలవుతున్నారు. వడ్డీలు, అసలు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేననీ, వాటికి సీఎం రేవంతే బాధ్యత వహించాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా అందరికీ రుణమాఫీ, రైతు



భరోసా, అన్ని పంటలకు రూ. 500 బోనస్ అమలు చేసే దాకా నిలదీస్తూనే ఉంటామని పేర్కొన్నారు. రుణమాఫీ కాలేదనీ, రైతు భరోసా రాలేదని ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల జారీలో కోతలు పెట్టబోమని ప్రభుత్వం ప్రకటించడాన్ని ఆయన స్వాగతించారు. అయితే అది ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలో అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్కార్ రేషన్ కార్డుల విషయంలో తప్పిదాలకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇండ్లు

(మొదటి తరువాయి)

లక్ష్యమన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ (2025) క్యాలండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని సూచించారు. పేదలకు ఇండ్లు నిర్మించే గృహనిర్మాణ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ%ౌ%ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకున్నదని తెలిపారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా గృహ నిర్మాణ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వ రవీందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకటరామిరెడ్డి, సీనియర్ నేత కంది రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది

(మొదటి తరువాయి)

చాలా ప్రత్యేక మైనదని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి, పటిష్టం చేస్తోందని పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని అన్నారు. యువత స్టార్టప్ సంస్థల వైపు ఆకర్షితులవుతున్నారని, దీనివల్ల స్టార్టప్ ఇండియా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. సమాజంలోని పరిస్థితులు మారుతున్నాయని, దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని అన్నారు. దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిందన్నారు.

# కుంభమేళాలో అగ్ని ప్రమాదం

(మొదటి తరువాయి)

పేలడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. తాత్కాలిక టెంట్లకు మంటలు అంటుకున్నాయని, మరింత వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి వుందని అన్నారు. అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలికి చేరుకున్నాయని, మంటలను అదుపు తెచ్చేందుకు యత్నిస్తున్నాయని అన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు తెలిపారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో 719 మంది అభ్యర్థులు




(మొదటి తరువాయి)

గడువు తరువాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. పరిశీలన అనంతరం 477 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా, ఇద్దరు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రుల కుమారులైన బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడుతున్నారు. అయితే ఈ స్థానం నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గరిష్టంగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు. మరోవైపు పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా 5 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఒకే దశలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.




# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలి...

**-లబ్ధిదారుల అర్హత జాబితాను గ్రామసభల్లోనే నిర్ణయించాలి**
**-రేషన్ కార్డుల పేరుతో కాలయాపన చేయడం రేవంత్ రెడ్డి సర్కార్ కు తగదు**
**-కాలయాపన కొనసాగితే ఉద్యమం తప్పదు**
**-పుట్ట కిషోర్మున్సిపల్ వైస్ చైర్మన్**



**సూర్యాపేటజిల్లాద బ్యూరో, జనవరి19,తరంగాలు**
అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీ ల మాదిరిగానే రేషన్ కార్డుల వ్యవహారం కూడా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రేషన్ కార్డుల అర్హుల జాబితా ఏ విధంగా నిర్ణయించారో కూడా తెలవడం లేదని అన్నారు. అర్హుల జాబితాను గ్రామసభల్లో, వార్డు సభల్లో నే నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. కులగణనలో చేసిన ఎంక్వయిరీ ఏమైందని ప్రశ్నించారు. మళ్లీ గ్రామసభలు వార్డు సభలు పెట్టి దరఖాస్తులు చేసుకోండి అనటం కాంగ్రెస్ కాలయాపనకు నిదర్శమని అన్నారు. ఈ సంవత్సర కాలం మొత్తం దరఖాస్తులు పెట్టుకొని ప్రజలు విసిగిపోయారని అన్నారు.

# నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హుల నుండి నూతన దరఖాస్తుల స్వీకరణ**
**-అర్హులు పథకాలకు ఎంపిక కాలేదని ఎవరూ ఆందోళన పడవద్దు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 19(తరంగాలు)**
ఖమ్మం : గణతంత్ర దినోత్సవం నుంచి ప్రభుత్వం అమలు చేసే నూతన కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని



అన్నారు.గ్రామసభల ద్వారా ఈ పథకాలకు ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు కార్యక్రమాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,ఈ పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలలో లేదా ఎంపీడీవో,తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న 1077 కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేసి కూడా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందుతాయో లేదో అని ప్రజలకు ఆందోళన అవసరం లేదని,ఈ పథకాలకు ఎక్కడ డెడ్ లైన్ లేదని, ప్రాథమిక జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు ఆందోళన చెందవద్దని,పథకాలకు అర్హత ఉన్నట్లు భావిస్తే వెంటనే దరఖాస్తును సమర్పించాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నూతన అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ట్రిపుల్ రైడింగ్ పై వాహన చోదకులకు అవగాహన సదస్సు

**ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం**




**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 19,తరంగాలు**
ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచించారు ఇందులో భాగంగా రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్త బస్టాండ్ వద్ద ట్రిపుల్ రైడింగ్ పై ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో వాహన చోదకులకు అవగాహన కల్పించారు.ట్రిపుల్ రైడింగ్ వల్ల జరిగే ప్రమాదల గురించి వాహన చోదుకులకు వివరించారు. త్రిపుల్ రైడింగ్ చెయ్యడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. దీనిని కట్టడి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. యువత లక్ష్య సాధన వైపు గురి ఉండాలని అన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, లైసెన్స్ లేకుం డా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు, పాదచారులు నిబంధనలు పాటిస్తూ ముందకు సాగాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ**

**సూర్యాపేట జిల్లా బ్యూరో, జనవరి19,తరంగాలు:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పై.. మాల మహానాడు జాతీయ అధ్యక్షులుగా కొనసాగుతున్న పసుల రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలు ఆదివారం ఓ ప్రధాన పత్రిక ఆధారంగా శనివారం మాట్లాడిన మాటల రికార్డుగా దానిపై ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుంది.30 సంవత్సరాలుగా సామాజిక న్యాయం కోసం సమాన పంపిణీ రిజర్వేషన్ల కోసం అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఎస్సీ వర్గీకరణకు అన్ని ప్రభుత్వాలు, అన్ని కమిషన్లు, వివిధ రాజకీయ, వామపక్ష పార్టీలు, సమస్త పౌర సమాజం, మేధావివర్గం, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ అగ్రకులాలు, సైతం వర్గీకరణను సమర్థిస్తూ మద్దతిస్తున్న తీరును గర్వించదగ్గ పోరాట స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం సామాజిక ఉద్యమాలకు రథసారథిగా కొనసాగుతున్న అభినవ అంబేద్కర్ అయినటువంటి మందకృష్ణ మాదిగ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కొట్టి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ ప్రకటనలు చేసిన రామ్మూర్తి పై తక్షణమే హాత్యాయత్నం కేసు నమోదు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిలో సమాజంలో దోషిగా నిలబడ్డ కొద్దిమంది మాల స్వార్థపరులైన ఇలాంటి స్వార్థ దుర్మార్గులపై చట్టం పరమైన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకులరాజన్న



మాదిగ అధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధాల సంఘాల సమన్వయ కర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ సూర్యాపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎర్ర వీరాస్వామి మాదిగ సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ, కోడి రవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరపంగి లింగస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి మోలుగురు రాజు కోడి రవి మాదిగ చెరుకు వెంకన్న మాదిగ సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు తాటిపాముల నవీన్ మాదిగ ఆత్మకూర్ (ఎస్) మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, బొజ్జ వెంకన్న టౌన్ అధ్యక్షులు చివ్వేంల మండల అధ్యక్షులు కొంగుల సతీష్ మాదిగ చివ్వేంల ఎంఎస్పీ మండల అధ్యక్షులు చెరుకుపల్లి కిరణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు చేరకుపల్లి సతీష్ సిరిపంగి నవీన్ మాదిగ భాష్పాంగు వీరు కాటపల్లి సందీప్ మాదిగ దైద శీను మాదిగ మోలుగురి సునీల్, బుచ్చిబాబు మొండి కత్తి జానకిరాములు గోపీచంద్ చెరుపల్లి మైకేల్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు నూతన సీఐగా టీ. గణేష్ బాధ్యతలు స్వీకరణ




**తొర్రూర్,జనవరి 19, తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పోలీస్ స్టేషన్లో నూతన సీఐగా టీ. గణేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి పనితీరును సమీక్షించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం, న్యాయం అందించడంలో నిబద్ధతతో పని చేస్తానని ఆయన తెలిపారు.అదనంగా సీఐ గణేష్ అన్ని రకాల చట్టపరమైన అంశాల్లో కఠినమైన చర్యలు తీసుకోవడంలో ఆసక్తి చూపుతూ, ప్రజలకు శాంతి భద్రతలను కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.స్థానిక ప్రజలు కొత్త సీఐకి స్వాగతం పలుకుతూ, ఆయన కార్యచరణకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ మార్పు ద్వారా తొర్రూరు పోలీస్ స్టేషన్లో మరింత ప్రభావవంతమైన పోలీసింగ్ సేవలు అందుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి..



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి19,తరంగాలు**
ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పేదవారు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రజలు హాస్పిటల్ లో అవకాశం లేనివారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులను అందిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఆరోగ్యం పట్ల పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని తెలియజేశారు. నాలుగు లక్షల 30 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. చెక్కులు తీసుకున్న వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేము ఏప్పుడు రుణపడి ఉంటామని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మాకు అందేలా కృషి చేసిన పటేల్ రమేష్ రెడ్డికి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంమ్మూర్తి, వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, గట్టు శ్రీను,వల్దాస్ దేవేందర్, అరవింద్ రెడ్డి, ధరావత్ వెంకన్న, కరుణాకర్, తండు శ్రీను, బైరబోయిన శ్రీనివాస్,యాట వెంకన్న, యాట ఉపేందర్,పిల్లల రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సత్యమేవ జయతే నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

**-నూతన అధ్యక్షులు: నిట్టా వెంకటేశ్వర్లు.**
**-ఉపాధ్యక్షులు: అడేం యాకన్నా**
**-ప్రధాన కార్యదర్శి: గుడికందుల రాజశేఖర్**
**-ట్రెజరర్ : గమాసు వెంకటేశ్వర్లు**



**పినపాక ఆర్ సి /తరంగాలు**
నూతన కార్యవర్గాన్ని 16 మంది సభ్యులు ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సీతారాంపురం వివేకానంద ఇన్స్టిట్యూట్ నందు సత్యమేవ జయతే నూతన ప్రెస్ క్లబ్ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటానని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తనని సంప్రదించాలన్నారు. ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి తీర్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ను ఉన్నతంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్, గౌరవ సలహాదారుడిగా బోడ లక్ష్మణ్ రావు, ట్రెజరర్ గా గుమాసు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా గాదూదల దిలీప్, క్రీడా విభాగం రేసు కోటి, సభ్యులు గోడిశాల చంద్రం, దొడ్డ శ్రీనివాస్, కొంపెల్లి మల్లేష్, కొంపెల్లి నాగేష్, తోకల శంకర్, వీరముష్టి ఉదయ్ కుమార్, గుమాసు లక్ష్మణ్ ఎన్నుకోవడం జరిగింది.

# వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**-సిఐ వెంకటేశ్వరరావు**




**పినపాక ఆర్ సి/ తరంగాలు**
జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాలు -2025లో భాగంగా ఈ.బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ.బయ్యారం చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ ఆవరణ ఆటో స్టాండ్ వరకు తో ర్యాలీ నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్, మరియు చిన్న పిల్లలకు బైకులు ఇస్తే జరిగే ప్రమాదాలు, వాటి కారణంగా తల్లిదండ్రులకు శిక్షలను వివరించారు.వాహనదారులు రోడ్డు మీదకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మాల్సూర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా సర్వేను చేపట్టాలి









**-సర్వే లో తప్పులు లేకుండా బాధ్యతతో నిర్వహించాలి**
**-ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పటిష్ట చర్యలు**
**-అర్హత కలిగి దరకాస్తు చేయని వారు దరకాస్తు చేసుకోవాలి**
**-అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుంది...**
**-ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మన కర్తవ్యం**
**-గీసుకొండ,దుగ్గొండి మండలాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా రేషన్ కార్డుల సర్వేను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్ ప్రతినిధి,19 జనవరి, తరంగాలు :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా పకడ్బందీగా సర్వేను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.ఆదివారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం వంచనగిరి, ఉకల్ హావేలి గ్రామాల్లో, దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా,రేషన్ కార్డుల సర్వేను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలోసర్వే బృందాల పనితీరును తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్ కార్డులు),ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హత కలిగిన లబ్ధిదారులను అందించేందుకు సర్వే లో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారులను ఆదేశించారు.లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబ సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను కలెక్టర్ సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మన కర్తవ్యమని కలెక్టర్ అన్నారు.సర్వేలో జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధిస్తామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మునిసిపల్ వార్డులలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికి , పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తులు స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు,మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని,మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు.ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తు చేయని వారు దరకాస్తు చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ రామ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, మండల ప్రత్యేక అధికారులు, ఎమ్మార్వోలు , ఎంపిడిఓ లు తదితరులు ఉన్నారు.

# మహిళ ఎదుగుదల పై ఓర్వలేవని తాత మధుసూదన్

**-మధు పై మండిపడిన దొబ్బల సౌజన్య**





**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 19(తరంగాలు)**
ఖమ్మం : మహిళల ఎదుగుదలను తాత మధుసూదన్ ఓర్చుకోలేకపోతున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.మల్లు నందిని విక్రమార్క పై తాత మధుసూదన్ విమర్శలు చేయడం మహిళల ఎదుగుదల పట్ల తనకున్న వక్రబుద్ధి బయటపడిందని స్పష్టం చేశారు.అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అలా అంటే ఆమెపై విమర్శలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సామాన్య కార్యకర్తలకు కూడా పంచుతున్నారని మల్లు నందిని విక్రమార్క పంపిణీ చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై నోరు విప్పని తాత మహిళను నిందించడానికి నోరు విప్పడం సిగ్గు చేటన్నారు.డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖ్యాతిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ కుమారుడు హిమాన్షుకి ఏసిపి ర్యాంక్ స్థాయి అధికారిని నియమించి భద్రత కల్పించింది.అప్పుడు మీకు కళ్ళు కనపడలేదా ఘాటుగా విమర్శించింది.పది ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని కుంటు పడేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులుపెడుతుంటే అది చూసి ఓర్వలేక లేని పోని ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకొని విమర్శిస్తున్నారని దుయ్యాబట్టారు.భట్టి విక్రమార్క నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని స్థానిక ప్రజలకు భట్టి విక్రమార్క అంటే ఏంటో అక్కడ ఉన్న స్థానిక బి ఆర్ ఎస్ నేతలు అంటే ఏంటో తెలుసని తాత మధు పనిగట్టుకొని వెళ్లి చెప్పాల్సిన పని లేదని అన్నారు.ప్రజలు మీ పై విరక్తి చెందే ఇంట్లో కూర్చోబెట్టారని ఇకనైనా మాట్లాడే ముందు మనం ఎక్కడ ఉన్నాం అని ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నందిని విక్రమార్క ఏ కార్యక్రమం చేసిన తన స్వచ్ఛంధ సేవ సంస్థ ద్వారా మాత్రమే చేస్తారనేది గుర్తు పెట్టుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లా మహిళా సెక్రటరీ ఏలూరి రజిని,బలుసు లక్ష్మి ,బిక్కిసాని స్వరూప,గుంటి భవానీ, చంద్రకళ,గొడుగు రమాదేవి,భార్గవి అనూష,చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఉద్యోగ విరమణ వయస్సు పెంపుపై వస్తున్న ప్రచారంపై స్పష్టత ఇవ్వాలి

-ఒకవేళ పెంచే ఆలోచన ఉంటే విరమించుకోవాలి
-బి డిటిఎఫ్ రాష్ట్ర శాఖ




**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి19, తరంగాలు**

ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 61 సంవత్సరాల నుండి 63 సంవత్సరాలకు పెంచనున్నారని వివిధ పత్రికల్లో, టీ న్యూస్ ఛానల్ లో, సోషల్ మీడియాలో విస్తృతంగా వార్తల వస్తున్నాయని, ఒకవేళ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు విషయమై ప్రభుత్వానికి ఆలోచన ఉంటే వెంటనే విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏం సోమయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్ భాస్కర్ లు ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం స్థానిక సిటీ హైస్కూల్లో సూర్యాపేట జిల్లా డిటిఎఫ్ నాల్గవ వార్షిక కౌన్సిల్ సమావేశానికి హాజరైన వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాలకు పెంచడం ద్వారానే అనేకమంది నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని , వేలాది మంది ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు దెబ్బతిన్నాయని, వయస్సు రీత్యా ఉద్యోగులకు అనారోగ్య సమస్యలు, పనిలో మందకోడితనం లాంటి అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి అని అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన వివిధ చెల్లింపుల భారం తగ్గించుకోవడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకుంటే అది సరికాదని, వెంటనే ఇప్పటికే రిటైర్ అయిన వారికి చెల్లించాల్సిన బిల్లులన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు . అలాగే సర్వీసులో ఉన్న వారి జిపిఎఫ్, పార్ట్ ఫైనల్, టిఎస్జిఎల్ఐ, మెడికల్ , సరెండర్ లీవ్ బిల్లులు చాలా కాలంగా ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్నాయని, వెంటనే పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని, పెండింగ్ డీఏలు అన్నీ మంజూరు చేయాలని, పి ఆర్ సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ లింగయ్య అధ్యక్షతన జరిగిన వార్షిక కౌన్సిల్ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు సిహెచ్ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు కే వేణు, ఆనంద్ భాస్కర్, రమణ, సిద్దిక్ పాషా, జి వెంకటేశ్వర్లు, టీ ప్రభాకర్, బీ క్రాంతికుమార్ లతోపాటు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా పూర్వ అధ్యక్షులు ఎం దశరథ రామారావు, తెలంగాణ విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ పున్నయ్య, నల్గొండ జిల్లా డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి వెంకలు ,యాదాద్రి భువనగిరి జిల్లా డిటిఎఫ్ అధ్యక్షుడు ఏం సత్తయ్యలు పాల్గొన్నారు.

# కోలాహలాంగా ప్రారంభమైన పోలీసుల క్రీడా పోటీలు





-క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయి
:పోలీస్ కమిషనర్

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 18(తరంగాలు) ఖమ్మం :**

క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025 ఖమ్మంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.తొలుత పోలీసు క్రీడాకారుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు.కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టౌన్,ఖమ్మం రూరల్,వైరా,కల్లూరు సబ్ డివిజన్ల సివిల్ పోలీసులు,ట్రాఫిక్, ఆర్మ్ డ్ రిజర్వ్ ఫోర్స్, స్పెషల్ వింగ్స్ స్టాఫ్ మొత్తం 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.పురుషులకు,మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ మూడు రోజుల పాటు జరగనున్నాయి. పురుషులకు 100,200,400,800,1500 మీటర్ల పరుగు పందెంతో పాటు కబడ్డీ, షాట్పుట్, డిస్కస్త్రో, జావెలిన్,హైజంప్, లాంగ్జంప్,వాలీబాల్, టగ్ ఆఫ్ వార్,4X400 రిలే,4X100 రిలే విభాగాల్లో పోటీలు నిర్వహించారు.తొలిరోజు వాలీబాల్ పురుషుల విభాగంలో ఖమ్మం టౌన్ వర్సెస్ కల్లూరు టీమ్ ప్రారంభ మ్యాచ్ ను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శారీరకవ్యాయమం,క్రీడలు ప్రతి ఒక్కరికీ అవసరమని,పోలీస్ శాఖలో మానసికంగా శారీరక సామర్థ్యాన్ని కలిగి వుంటేనే సమాజ సేవలో రాణిస్తారని అన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజిగా ఉండే పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా పోటీలు నూతన ఉత్సాహాన్నిస్తాయన్నారు.క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు.పోలీస్ శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జోనల్,రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోలీస్ క్రీడలలో విజయం సాధించాలని అకాంక్షించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్,అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు,ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయ బాబు,ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, ఏసీపీలు సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 18(తరంగాలు)**

తెలంగాణా రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు వడ్డుగూడెం లో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను కొత్వాల ఆదివారం పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ కె.సుజాత తోపాటు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ గృహాలు,రైతు భరోసా, రేషన్ కార్డులు లపై వివరించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు.గత ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు పరుస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఒకే దఫా2లక్షల రుణమాఫీ చేశారన్నారు.ఈ నెల 26 వ తేదీ నుండి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు,రేషన్ కార్డులు పంపిణి, రైతులకు ఎకరాకు 12 వేల రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలు ప్రారంభించనున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి మద్దతు పలకాలని కొత్వాల కోరారు. వడ్డుగూడెం లో పర్యటించిన కొత్వాల ను మున్సిపల్ కమీషనర్ కె.సుజాత ను మహిళలు శాలువా,బొకేలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.సుజాత,మేనేజర్ ఎల్ వి.సత్యనారాయణ,చావా రవి, ఎస్ కె.యాసిన్,ఎస్ కె.మౌలాబీ,సీనియర్ కాంగ్రెస్ ఎస్ వి ఆర్ కె. ఆచార్యులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు చింత నాగరాజు,నందిగామ జయరాజు, కొత్తపల్లి రవి,కటుకూరి శేఖర్,ఎస్ కె.ఖాసీం, సోములపల్లి సత్యనారాయణ, మహబూబ్, షహనాజ్ బేగం,తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు పసుల రామ్మూర్తి,జూపాక సుధీర్ పై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలి




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 19(తరంగాలు) ఖమ్మం :**

రామ్మూర్తి లాంటి మానవ మృగాలను తెలంగాణ ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్ సంఘాలు మండిపడ్డాయి.రామ్మూర్తి పై వైరా పిఎస్ లో కేసు నమోదు చేయాలని వైరా ఎస్సై కి ఎమ్మార్పీఎస్ ప్రతినిధుల బృందం పిటిషన్ ఇవ్వడం జరిగింది.గత 30 సంవత్సరాలుగా మాదిగలకోసం సమాజం కోసం తమ కుటుంబాన్ని పక్కనపెట్టి ఎస్సీలు లో ఉన్న 59 ఉప కులాలకు సమన్యాయం జరగాలని అంబేద్కర్ స్ఫూర్తి కి అనుగుణంగా సమాజం కోసం ఎన్నో పోరాటాలు చేసి దళిత పీడత కులాల గుంతై ఈ సమాజానికి పెద్దన్న మందకృష్ణ మాదిగ ని సంపుతామని ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్న సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రజాస్వామ్యం మేధావులు అందరిని బెదిరిస్తున్నన్నారు. మాలల్లో ఉన్న కొంతమంది స్వార్థపరులు మాల మానాడు నాయకుల తీరును మార్చుకోకపోతే పీడిత వర్గాల సమాజం చేతుల్లో మూల్యం చెల్లించుకుంటారంటూ ఎమ్మార్పీఎస్ పీడత వర్గాల సమాజం హెచ్చరిస్తుంది.ఈ కార్యక్రమంలో కోట కోటేశ్వరరావు,కారుమంచి వెంకన్న,కర్ష రమేష్,మోదుగు రమేష్,కంచర్ల వెంకటేశ్వర్లు,ఇండ్ల వెంకటేశ్వర్లు,మాగంటి బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, 19జనవరి,(తరంగాలు):**

కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు ఉద్ధృతం చేస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజె.రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణలు తెలిపారు. ఆదివారం వ్యవసాయ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్మిక కర్షక ఐక్యతా దినోత్సవ సభకు రేపాకుల శ్రీనివాస్, కున్సోత్ ధర్మా,కె.సత్య లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉద్ధృతం చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఎల్ అండ్ టీ కంపెనీ అధినేత సుబ్రహ్మణ్యన్ వారంలో 90 గంటలు పని చేయాలని చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. పెట్టుబడి దారుల లాభాల కోసం కార్మికుల శ్రమ దోపిడి చేయడం కోసం పని గంటలు పెంచాలంటున్నారన్నారు. కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలు మతతత్వ దాడుల నుండి భారతదేశాన్ని రక్షించడానికి భవిష్యత్ పోరాటాల కోసం రైతులు కార్మికులు ఐక్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు శెట్టి వినోధ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్న, సూరం ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, తులసీరాం, రాములు, రఘు, బాలు, సంధ్య, జ్యోతి, రుహీన, రాజు, గణేష్, అరుణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై కేసు నమోదు చేయాలి



**మఠంపల్లి, జనవరి 19,తరంగాలు**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పై మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలను మఠంపల్లి ఎమ్మార్పీఎస్ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది.వర్గీకరణ గురించి మాట్లాడితే రాళ్లతో కొట్టి చంపండి అని ప్రెస్ మీట్ నందు చేసిన వ్యాఖ్యలపై ఆదివారం మఠంపల్లి పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ చేయడం జరిగింది.ఇతన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మఠంపల్లి ఎస్ఐ కి పిర్యాదు చేశామని ప్రభు తెలిపారు . ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దైద రాయలు దేవపంగుప్రసాద్, కొత్తపల్లి కృపానందం,వరదాపురం గ్రామ అధ్యక్షుడు ఎం దేవయ్య, ఉపాధ్యక్షులు ఏ సైదయ్య, ఏ సైదులు, బి.మట్టయ్య, ఎం రామకృష్ణ, డి బిక్షం,ఏ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# డప్పు మోగించాలంటున్నా మాదిగ జర్నలిస్టులు...

-డప్పుతో దరువు వేద్దాం... ఎస్సీ వర్గీకరణ సాధిద్దాం.

-హలో మాదిగ జర్నలిస్ట్ చలో హైదరాబాద్.

-లక్ష డబ్బులు... వేయి గొంతులు సభకు తరలిరావాలి...



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి19,తరంగాలు**

హైదరాబాదులో ఫిబ్రవరి 7వ తారీకున లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభకు మాదిగ జర్నలిస్టులందరూ హాజరుకావలని సూర్యాపేట జిల్లా తరఫున పూర్తి మద్దతును ప్రకటిస్తుందని ఎం జె ఎఫ్ రాష్ట్ర జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టులు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పిడమర్తి గాంధీ , బంక వెంకటరత్నం రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన కు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టు తరలిరావాలని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలోనే వర్గీకరణ సాధకుడైన మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సమాజానికి మేల్కొలు పైన డప్పు మాదిగ అస్థిత్వ దరువులను మోగించింది. వర్గీకరణ సాధన త్వరిత గతిన అమలుజేయాలనే ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్వహిస్తున్న లక్ష డప్పులు-వేల గొంతులై కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా మాదిగ జర్నలిస్టుల నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రఘు పడిశాల మాతంగి సురేష్, చీమ చంద్రశేఖర్, ఏపూరి సునీల్, మందుల రాంబాబు, నేలమర్రి శ్రీకాంత్, తోళ్ల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభకు భారీగా తరలి వెళ్ళిన ఉద్యమకారులు...

తోరూర్ మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో...



**తొర్రూర్ జనవరి 19 తరంగాలు న్యూస్**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభకు టి యు ఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, తొర్రూర్ మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి మానుకోట సభకు భారీగా తరలి వెళ్లడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు ఆనాపురం వెంకన్న గౌడ్, వాసిరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా నాయకులు కొండ వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ఏర్పుల వెంకన్న, మన్యం వెంకన్న, మండల కోశాధికారి మంగళపల్లి నాగరాజు, కొమ్ము శ్రీనివాస్, బేత మల్ల సుధాకర్, బండ పుల్లయ్య, విద్యాసాగర్, బండ వీరయ్య, వేల్పుల అశోక్, తదితరులు పాల్గొన్నారు

## పోత్నక్ రోజా భౌతిక దేహం పై పూలమాల వేసి ఘన నివాళులు

అర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పిసిసి కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పోత్నక్ రోజా శనివారం రాత్రి అకాల మరణం పొందినారు. ఆదివారం రోజు ఉదయం భువనగిరి జిల్లా కేంద్రంలో వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహంపై పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# 73 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





-హౌసింగ్ కాలనీకి అన్ని మౌలిక సదుపాయాలు కల్పనత్వరలో లబ్ధిదారుల ఎంపిక

-రాష్ట్రంలోనే ఒక ఆదర్శకాలనిగా తీర్చిదిద్దా...

-హుజూర్ నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లు, సాగునీరు ,త్రాగునీరు అందించడమే నా ధ్యేయం...

-రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి19, తరంగాలు**

హుజూర్ నగర్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ముందుగా హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ ప్రక్కనగల స్థలంలో 14 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఐటిఐ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు ,అనంతరం హౌసింగ్ కాలనీ పనులను పరిశీలించి అన్ని బ్లాకులను పనులు పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని హౌసింగ్ అధికారులకు మంత్రి ఆదేశించారు. కాలనీ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. అక్కడినుండి లింగగిరి గ్రామంలో లింగగిరి నుండి కల్మల్ చెరువు వరకు 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, అలాగే అమరవరం గ్రామంలో అమరవరం నుండి అలింగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 23 కోట్లతో జరిగే పనులకు శంకుస్థాపన చేశారు, మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మేళ్లచెరువు నుండి చౌటపల్లి వరకు 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు, శంకుస్థాపన అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆదర్శ కాలనీగా హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ ని తీర్చిదిద్దుతానని, కాలనీకి అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కాలనీ 10 సంవత్సరాలుగా నా తపస్సని త్వరలో అన్ని పనులు పూర్తిచేస్తానని మంత్రి తెలిపారు. జాన్ పాడు, పాలకీడు మండలాలలో 5,560 ఎకరాలకు సాగునీరు అందించడం కొరకై 120 కోట్లతో జరుగుతున్న లిఫ్ట్ పనులను పరిశీలించడమైనదని పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి ఆదేశించారు. నియోజకవర్గంలోని చదువుకున్న యువత కొరకు 40 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ పనులు మొదలు పెట్టామని, ఇప్పుడు 14 కోట్లతో బేసిక్ ఐటిఐ బిల్డింగ్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, దీనివలన ఎంతోమంది యువత ఉద్యోగాలు పొందగలుగుతారని మంత్రి అన్నారు. విద్యా ,వైద్యం, విద్యుత్తు, అన్ని విషయాలలో ముందుకు పోతున్నామని హుజూర్నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఒకటవ స్థానాలలో నిలుపుతానని మంత్రి తెలియజేశారు. లింగగిరి నుండి కల్మల్ చెరువు వరకు 13 కిలోమీటర్ల రోడ్డు 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ రోడ్డు వలన లింగగిరి, సర్వారం, గానుగబండ, గార కుంట తండా మిగిలిన చిన్న చిన్న తండాలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా సింగిల్ రోడ్డు ఉండకూడదు అన్ని డబల్ రోడ్లుగా మార్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలని మంత్రి పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రైతు భరోసా, పథకాలకు క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించారని లబ్ధిదారుల పేర్లను జాబితాను జనవరి 21 నుంచి 24 తారీకు వరకు జరిగే గ్రామసభలలో ప్రదర్శిస్తారని జాబితాలో తమ పేర్లు లేనియెడల ఆందోళన చెందనఅవసరం లేదని గ్రామ సభలో దరఖాస్తులు అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు. గ్రామ సభల్లో , ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. గ్రామ సభలలో మీ అభిప్రాయాలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భూములేని కూలీలు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని కి వెళ్లిన వారె అర్హులని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, మండల అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఉంటే ప్రజలు వారిని అడిగి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 26 నుండి 4 పథకాలు అమలు పరుస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇల్లు లేని వారు గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకోవచ్చు అని తెలిపారు. గ్రామ సభలలో ప్రజాభిప్రాయాలు పరిగణములోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ అండ్ బి సీతారామయ్య, డీఈ,ఏఈ, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.



# సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా ప్రతీతి





-మత సామరస్యానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

-దర్గా అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

-యాత్రికులకు మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు

-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజుర్ నగర్, జనవరి19,తరంగాలు**

సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు ఈ నెల 23 న ప్రారంభం కానున్నజానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలపై ఆయన ఆదివారం రోజున హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకీడు మండలం జానపహాడ్ లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా ,మిర్యాలగూడ శాసనసభ్యులు బి. లక్ష్మరెడ్డి,జిల్లా కలెక్టర్ నందలాల్ తేజ పవార్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాలలో దర్గాలపై పెరుగుతున్న దాడులు హేయమైనవి గా ఆయన అన్నారు.అజ్మీర్ దర్గా వంటి ప్రార్థనా స్థలాలను వివాదాస్పదం చేసేందుకు ఆర్ఎస్ఎస్ చేస్తున్న యత్నాలను ఆయన ఖండించారు. సూఫీ సంతుల పరస్పర సాంప్రదాయాలను పాటించే తెలంగాణ వైఖరిని కొనియాడారు.కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన "జై బాపు, జై భీమ్, జై సాంవిధాన్" ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలు తెలంగాణ పాలనకు మార్గనిర్దేశం చేస్తున్నాయని చెప్పారు. "మహాత్మా గాంధీ యొక్క లౌకిక దృష్టి మరియు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మతం, కులం లేదా ప్రాంతానికి అతీతంగా ప్రతి వ్యక్తి హక్కులను పరిరక్షిస్తున్నాయి" అని వ్యాఖ్యానించారు.జన పహాడ్ సైదులు దర్గాకు తన వ్యక్తిగత అనుబంధాన్ని ఉద్ఘాటిస్తూ, ఈ దర్గాను అన్ని మతాల ప్రజలు ఆరాధిస్తారని అన్నారు.దర్గా అభివృద్ధి నిప్రస్తావిస్తూ, అవిభజిత ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా విధులు నిర్వహించినప్పుడు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ. 60 లక్షలు కేటాయించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ నిధులతో అతిథి గృహాలు, నీటి ట్యాంకులు, సాండల్ ఖానా, సీసీ ఫ్లోరింగ్, మస్జిద్ షెడ్లు మరియు ఇతర సౌకర్యాలు నిర్మించామన్నారు. తెలంగాణ ఏర్పాటుతో రాష్ట్ర మంత్రిగా ఆయన రూ. 1.11 కోట్లు అదనంగా మంజూరు చేసి, డ్రైనేజ్ వ్యవస్థలు, బోరు మోటార్లు, దర్గా చుట్టూ సీసీ రోడ్లు మరియు యాత్రికులకు సౌకర్యాలు మెరుగుపరిచినట్లు ఆయన వెల్లడించారు జన పహాడ్ సైదులు దర్గా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. జన పహాడ్ సైదులు దర్గాలో జరిగే ఉర్స్ వేడుకలు రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులను ఆకర్షిస్తాయి. ఈ సంవత్సరం ఉత్సవాలు జనవరి 23 నుండి 25 వరకు జరగనున్నాయి, భక్తుల ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని ఈ సంవత్సరపు ఉర్స్ కోసం ప్రభుత్వం రూ. 30 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు.ఇది పూర్వపు బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన రూ. 12 లక్షల కంటే ఎక్కువ అని ఆయన పేర్కొన్నారు. దర్గా నిధులు కోర్టు కేసు కారణంగా నిలిపివేయబడినందున ప్రభుత్వం అందించిన సహాయం ఈ వేడుకలకు కీలకమని వివరించారు.సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముందడుగు వేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ చేసి తీరాల్సిందే






**-అట్టడగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలి**
**-ఇది మాల,మాదిగల సమస్య కాదు**
**-ఎస్సీ వర్గీకరణకు మేధావుల సంఘీభావ సదస్సులో వక్తల ఉద్ఘాటన**
**-పలు ప్రజా సంఘాల,బిసి సంఘాల,రాజకీయ పార్టీల సంఘీభావం**



**ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 19(తరంగాలు)**
ఖమ్మం :ఎస్సీ వర్గీకరణ వెంటనే చేసి తీరాల్సిందేనని పలువురు వక్తలు ఉద్ఘాటించారు.ఇది మాల,మాదిగల మధ్య గొడవ కాదని,రెండు కులాల సమస్యగా చూడొద్దని హితవు పలికారు.జాషువా సాహిత్య వేదిక,స్పర్శ సామాజిక అధ్యయన వేదిక,బిసి సంఘాల జెఏసి,తెలంగాణ పీపుల్స్ జెఏసి ఆధ్వర్యంలో "ఎస్సీ వర్గీకరణ - మేధావుల సంఘీభావ సదస్సు"ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం జరిగింది. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో పలు,కుల, ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు,విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని ప్రసంగించి సంఘీభావం తెలిపారు.ప్రముఖ రాజకీయ,సామాజిక,ఆర్థిక విశ్లేషకులు ఐవి రమణారావు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ మాల,మాదిగల పంచాయతీ కాదన్నారు. కొంతమంది అలా వ్యవహరిస్తూ చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.అట్టడగు వర్గాలకు సమానంగా రాజ్యాంగ ఫలాలు దక్కాలనేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు.అందుకే సమాజంలో అట్టడుగున ఉన్న మాదిగ,మాదిగ ఉప కులాలతో పాటు ఎస్సీలోని అన్ని కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అందరూ సమైక్యంగా ఉండాలన్నారు. అదే సందర్భంలో మాల,మాదిగలు రెండూ అణగారిన వర్గాలనేది గమనించాలన్నారు. సదస్సులు,సమావేశాలకు పరిమితం కాకుండా ఒక కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు.30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అభినందనీయమని, అందరూ అండగా ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సమగ్ర సర్వే ద్వారా 91 శాతంగా బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు,మైనార్టీలు ఉన్నట్లు తెలుస్తోందని,వీరంతా ఐక్యంగా రాజ్యాధికారం కోసం పోరాడాలని సూచించారు.ఈ మేరకు ఎస్‌సి వర్గీకరణ పోరాటానికి సంఘీభావం తెలిపారు.సదస్సులో కాంగ్రెస్ నుండి నల్లమల వెంకటేశ్వరరావు,చోటే బాబా,కోట రాంబాబు, బిఆర్ఎస్ నుండి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు,టిడిపి నుండి కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ నుండి శింగు నర్సింహారావు,సిపిఎం నుండి ఎం.సుబ్బారావు, మాస్‌లైన్ నుండి ఆవుల అశోక్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి అవునూరి మధు,ఆప్ నుండి ఎన్.తిర్మల్,పిఆర్‌టియు నుండి మనోహర్‌రాజు, యుటిఎఫ్ నుండి జివి నాగమల్లేశ్వరరావు,మాదిగ ఉద్యోగుల సమాఖ్య నుండి గురుమూర్తి,జూనియర్ లెక్చరర్స్ నుండి నయిం పాషా, బార్ అసోసియేషన్ నుండి శ్రీనివాసరావు,ప్రముఖ సిఏ మందా కృష్ణ తదితరులు ప్రసంగించి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు,ప్రముఖ లాయర్ మేకల సుగుణారావు,దేవిరెడ్డి విజయ్,జాషువా సాహిత్య వేదిక సభ్యులు కోంద్రు బ్రహ్మం, నామా పురుషోత్తం, కన్నెగంటి వెంకటయ్య, ఐనాల సైదులు, గద్దపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిపియూఎస్ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి







**నల్గొండ ఆర్సీ,19జనవరి, తరంగాలు :**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా సమావేశంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ ఉమ్మడి సర్వీస్ రూల్స్ నిబంధనలు తెప్పించి జిహెచ్ఎం ఆ పై స్థాయిలో ఉన్నటువంటి మండల విద్యాధికారి డైట్ లెక్చరర్ జూనియర్ లెక్చరర్ ఉన్నత ప్రమోషన్లు,అర్హత కలిగినటువంటి ఉపాధ్యాయులందరికీ వచ్చేలా ఉమ్మడి సర్వీస్ నిబంధనలు తెప్పించేలా తపస్ ప్రయత్నం చేస్తుందని అన్నారు.గత ఎన్నికల్లో సిపిఎస్ మద్దతుతో గెలిచినటువంటి అభ్యర్థులు ఈ ఆరు సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సిపిఎస్ రద్దు కోసం వాళ్ళు చేసిన ప్రయత్నాలు శూన్యమని అన్నారు సిద్ధాంత నిబద్ధత కలిగినటువంటి ఉపాధ్యాయులు జాతీయవాద భావప్రియ సంఘం అభ్యర్థి అయిన నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులను కోరారు. తెలంగాణ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి విధంగా ఇచ్చినటువంటి హామీల నెరవేర్చడంలో కూడా పూర్తిగా విఫలమైందని ఉపాధ్యాయులకు రావాల్సిన జిపిఎఫ్,పెండింగ్ బిల్స్, డి ఏ లు పిఆర్సి పెండింగ్ బిల్స్ విషయంలో ప్రభుత్వం తాత్సరం చేయడం పెట్ల ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఓడీలను అనుభవిస్తూ ఉపాధ్యాయ సంక్షేమాన్ని విస్మరించినటువంటి ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని కోరారు.ఈ సమావేశంలో టిపియూఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇరుగు శ్రీరామ్,బత్తిని భాస్కర్ గౌడ్ ,రాష్ట్ర సహాధ్యక్షులు అలుగుపల్లి పాపిరెడ్డి,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య,జిల్లా నాయకులు కట్టేబోయిన శ్రీనివాస్ , సంతోష్ రెడ్డి, నర్సిరెడ్డి,చనగోని యాదయ్య ,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా బాధ్యులు టిపియూఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి





**-సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దాం**
**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**
**-ప్రధాన సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు**
**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**-విజయవంతంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన సదస్సు**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, 19జనవరి, తరంగాలు:**
ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ లోని ఫంక్షన్ హాల్ నందు ఆదివారం అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అధ్యక్షత వహించారు.ముందుగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యను పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ముఖ్యమైన ప్రదేశాలలో చేయవల్సిన మార్పుల గురించి ట్రాఫిక్ సిగ్నల్స్ యొక్క నిరంతర పనితీరు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి వివరించారు. జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండి జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. కొత్తగూడెం పట్టణ వ్యాప్తంగా నూతనంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు సమకూరుస్తామని అన్నారు. వ్యాపారస్తులు ఆటో డ్రైవర్లు పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు. అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం జాతి రోడ్డు భద్రత మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలోని సబ్ డివిజన్లోని సీఐలు ఎస్సైలు సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## డాటా ఎంట్రీని పరిశీలించిన ఎంపిడిఓ రాములు నాయక్



**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు ఉపాధి హామీ పథకం ఆఫీసులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, ఫీల్డ్ లో సేకరించిన డాటాలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డాటాను ఉపాధి హామీ ఆఫీసులో ఎంటర్ చేయు విధానాన్ని పరిశీలించిన ఎంపిడిఓ జె రాములు నాయక్. ఉపాధి హామీ ఏపీఓ ను డాటాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్, టీఏలు శ్రీశైలం, యాదిరెడ్డి, మల్లేష్, నిర్మల కంప్యూటర్ ఆపరేటర్లు శ్రావణ్ కుమార్, మజీద్ మరియు ఉపాధి హామీ ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నిర్వహించిన బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత**




**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత కుటుంబ సమేతంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు రాజరాజేశ్వరస్వామి వారి లడ్డుప్రసాదం అందజేశారు.

# సిపిఎం రాష్ట్ర 4 వ మహాసభను జయప్రదం చెయ్యండి




**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల25 నుండి 28 వరకు జరుగుతున్న, సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వనం శాంతి కుమార్ కోరారు. పార్టీ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో ఆదివారం రోజున విడుదల చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు ముఖ్య అతిధితులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్ , బీ వి రాఘవులు హాజరు అవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాకుండా, శాస్వత ప్రాతిపాధికన పేద ప్రజలకు మేలు జరిగే విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజకీయాలకు అతీతంగా, అర్హులైన పేదలందరికి అందేవిధంగా ఈ పథకాలు అమలు చెయ్యాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఏడో గ్యారేంటి అయిన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, పాలనలో కానరావడం లేదని, గత సర్కార్ బాటలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పయనిస్తుందని విమర్శించ్చారు. ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలలో, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేసిన ప్రజా ఉద్యమాలు, సాధించిన విజయాలు మహాసభలో చర్చించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, బండి రవి, చిప్పలపల్లి మల్లమ్మ, ఎల్లారెడ్డి, అంజిరెడ్డి, బిక్షం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాయిగూడెంలోని శ్రీ రామచంద్ర ఆంజనేయ ఆలయాల మరమ్మత్తు పనులు ప్రారంభం

**-సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తున్న బయ్యా జ్ఞానేందర్**



**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి ఆదేశాల మేరకు సాయిగూడెం వాసి బయ్యా జ్ఞానేందర్ సొంత ఖర్చులతో సాయిగూడెం గ్రామంలోని శ్రీరామచంద్ర స్వామి మరియు శ్రీఆంజనేయ స్వామి గుడుల మరమ్మతులకు మరియు గుడికి వంట శాల గది నిర్మాణానికి సాయిగూడెం గ్రామనికి చెందిన బయ్యా జ్ఞానేందర్ 1లక్ష రూపాయలు ఒప్పుకొని తక్షణమే 50000 రూపాయలు నగతు ధర్మ జాగరణ కమిటీ గౌరవ అధ్యక్షులకు ఇచ్చారు. కమిటీ గౌరవ అధ్యక్షులు రావి మధుసూదనరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉదరి రాములు, ఉప అధ్యక్షులు గంగాధరి ఉపేందర్ మరియు కమిటీ సభ్యులకు గ్రామ పెద్దల సమక్షంలో అందజేసి పనులు ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బైరి నర్సయ్య, బీమాగాణి పెద్ద నర్సింములు, చింతకాయల అంజయ్య, గోపు మహేందర్ రెడ్డి, చింతకాయల శ్రీను, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాసా రమేష్,ఎండీ అంజాత్, మైల ఆంజనేయులు, కృష్ణ, బయ్యా వెంకటేష్, ఆలేటి గణేష్, శ్రీకాంత్, కుండే గణేష్, మధు, బీమాగాణి సాయిరాం, సంపత్ ,గంగాధరి కిరణ్ ,పుట్ట సాయి, జన్నే మహేష్, వంశీ రెడ్డి ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ ప్రధాన కార్యదర్శిపోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి భువనగిరి పట్టణ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి పోత్నక్ రోజా అనారోగ్యంతో మృతి చెందడంతో వారి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి వెంట యువనాయకుడు ఇల్యాస్ మొహమ్మద్,కుంభం కీర్తి రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ డెలిగేట్ తంగెళ్లపల్లి రవికుమార్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం హౌసింగ్ శాఖను పునరుద్ధరించాం






**-హౌసింగ్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ**
**-రెవెన్యూ మంత్రి పొంగులేటి**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 19(తరంగాలు) ఖమ్మం :**
కూడు గూడు గుడ్డ ... గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువైందని,అట్లాంటి ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ, హౌసింగ్,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ & క్యాలండర్ ను మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని,ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు.పేదలకు ఇండ్లు నిర్మించే హౌసింగ్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని,ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుందని అన్నారు.326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా హౌసింగ్ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పే దవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గారెంటీలు పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది అని దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని, మరింత కష్టపడి పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వ రవీందర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి,సేనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రసిడెంట్ భాస్కర్ రెడ్డి,కుమార్,రమేష్, రఘు,లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి శ్రేష్ఠ కు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆశీర్వాదాలు






**కేసముద్రం, జనవరి 19, (తరంగాలు)**
కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కారోబార్ గంధసిరి వెంకటేశ్వర్లు కోడలు కుమారుడు కావ్య శ్రీ-రేణు గౌడ్ ల కుమార్తె గంధసిరి శ్రేష్ఠ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని ఆశీర్వదించారు. చిన్నారి శ్రేష్ఠ కు,వారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు బహుకరించి ఆ దేవుడి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కీర్తి సుధాకర్, ఊట్కూరి రవిశంకర్ గౌడ్, పబ్బతి ప్రశాంత్ గౌడ్,మండల నాయకులు గణపారపు రమేష్,పెదగోని వెంకన్న,గంధసిరి మల్లేష్, దొమ్మటి రాజు,కారు పోతుల యాకన్న, సురేష్, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-ఛలో మానుకోట సభకు తరలిన వర్ధన్నపేట తెలంగాణ ఉద్యమకారులు**
**-టఫ్ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్**



**వర్ధన్నపేట,19జనవరి,తరంగాలు:**
తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ కోరారు.ఆదివారం మానుకోటలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్రతో పాటు అమరవీరుల స్థూపం దగ్గర జరిగిన సభకు వర్ధన్నపేట పట్టణం నుండి ఉద్యమకారులు రెండు వాహనాలలో తరలి వెళ్లినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్క ఉద్యమకారుడు ఉద్యమకారులతో కలిసి సంఘటితంగా ఏర్పడి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కలిసి పోరాడాలని,అదేవిధంగా పార్టీలకతీతంగా ఎవరైతే ముందుండి నడిపిస్తారో వారి వెంట ప్రతి ఒక్కరు నడిచే విధంగా ముందుకు రావాలని చెప్పి ఉద్యమకారులను కోరడం జరిగిందని తెలిపారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ నేత్రుత్వంలో ఏర్పడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు బొజ్జ ప్రభాకర్,వన్నాల శ్రీనివాస్,తుమ్మల రవీందర్, కన్నం కుమారస్వామి,ఆరెల్లి నాగార్జున,విలాసారపు వెంకట్,గోధుమల విక్రమ్,నందిపాక భాస్కర్,షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు మారుపేరు మున్నూరు కాపులు





**-మున్నూరు కాపు సంక్షేమ సంఘం కేసముద్రం అధ్యక్షుడు, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి చందా గోపి**

**-మున్నూరు కాపులకు జనాభా ప్రతిపాదికన ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి**

**-మున్నుకాపుసంఘం జిల్లా ముఖ్య సలహాదారుడు న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్**

**-స్థానిక సంస్థలలో బి. సి లకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్**

**-22వ మండల వార్షిక సమావేశం నిర్వహణ.**

**కేసముద్రం, జనవరి 19, (తరంగాలు)**
కేసముద్రం మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం 22 వ వార్షిక సమావేశం అమీనాపురం గ్రామంలోని ఎంకె కన్వెన్షన్ హాల్ లో ఆదివారం మున్నూరు కాపు సంక్షేమ సంఘం కేసముద్రం అధ్యక్షుడు, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి చందా గోపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందా గోపి అధ్యక్షోపన్యాస్యం చేస్తూ 2002 లో 110 మంది సభ్యులతో ప్రారంభమైన మున్నూరు కాపు సంక్షేమ సంఘం నేడు 232 మంది సభ్యులకు చేరిందని , సభ్యులందరు ఐకమత్యంతోఉండి మండల కేంద్రంలో అతిపెద్ద కన్వెన్షన్ హాల్ నిర్మాణం చేసి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందామని చందా గోపి అన్నారు . ఈ ఎంకె కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర, వద్దిరాజు కిషన్ గారాల సహకారం మరువలేనిదన్నారు. భవిష్యత్ లో కూడా మున్నూరు కాపు సంక్షేమ సంఘం సభ్యులు ఐకమత్యంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని ఆకాక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యక అతిధిగా విచ్చేసిన మున్నుకాపుసంఘం జిల్లా ముఖ్య సలహాదారుడు న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలోనే మున్నూరు కాపులు అత్యధిక జనాభా కలిగి ఉన్నదని , బి సి - డి లో 7 % రిజర్వేషన్లు లో ఎక్కువ కులాలను చేర్చడం వలన , అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులు విద్య ఉద్యోగ, సామాజికంగా నష్టపోతున్నారని ,కాబట్టి మున్నూరు కాపులకు జనాభా ప్రతిపాదికన ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి , నిధుల కేటాయించాలని ప్రభుత్వాన్నికోరారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలలో బి. సి లకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలనీ అన్నారు . ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బోర్డు సభ్యుడిగా నియామకమైన రావుల మురళీ గారిని , కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సహకరించిన మేస్త్రీ లు, సహాయ సహకారాలు అందించిన వారిని , మరియు బి.జే. .పి. కేసముద్రం మండలం అధ్యక్షుడుగా నియమాకం అయిన ఉప్పునూతుల రమేష్ ను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వద్దిరాజు దేవేందర్, మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కముటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం, మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కముటం శ్రీనివాస్, సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల సుధాకర్, గౌరవ సలహా దారులు రావుల మురళీ, దామరకొండ ప్రవీణ్ కుమార్, గనే యాదగిరి, గుంజపొడుగు కొమ్మన్న ఉపాధ్యక్షులు పాల శ్రీనివాస్, సుందర్ వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు, కమటం పెద్ద స్వామి, సహాయ కార్యదర్శులు మామిడి శోభన్, ముత్యాల శివకుమార్, లక్కాకుల సత్యనారాయణ, కమటం శ్రీధర్, ప్రచార కార్యదర్శులు తోట నాగయ్య, గుంజపొడుగు శ్రీనివాస్, దల్వాయి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొంతం శ్రీనివాస్ ,రావుల వెంకటేశ్వర్లు ఆడిటర్ బండి ప్రభాకర్ ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ లో ప్రైవేట్ వాహనాల పార్కింగ్!





**-బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు**
**-బస్టాండ్ కువచ్చే ప్రయాణికుల అవస్థలు**
**-నో పార్కింగ్ హెచ్చరిక బోర్డులు పేరుకే**
**-యాజమాన్యం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 19,(తరంగాలు న్యూస్):**
కొత్తగూడెం ఆర్టిసి బస్టాండ్ ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కు అడ్డాగా మారిందనే ఆరోపణలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. కొంతమంది కార్లు ద్విచక్ర వాహనాలను ఆర్టీసీ ఆవరణలో పార్కింగ్ చేసి పక్కనే ఉన్న హోటల్లో టిఫిన్లు చేయడం జరుగుతుంది. ప్రవేట్ వాహనాలు గంటల తరబడి పార్కింగ్ చేసి ఉండడం వల్ల ఆర్టీసీ రాకపోక బస్సులకు ఇబ్బందికరంగా మారింది. బస్సులను పార్క్ చేసే చోట ప్రైవేటు వాహనాలు ఉండడం వల్ల ఆ బస్సులను ఎక్కడ నిలుపుదల చేయాలో అర్థం కాక బస్సు డ్రైవర్లు సతమతం అవుతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉన్న ప్రైవేట్ హోటల్ కు వచ్చేవారంతా ఆర్టీసీ ఆవరణలో తమ బండ్లను అడ్డదిడ్డంగా నిలుపుదల చేస్తున్న ఆర్టీసీ యాజమాన్యం పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. హోటల్ ముందు భాగంలో ఇక్కడ నో పార్కింగ్ అని ఆర్టీసీ వారు హెచ్చరిక బోర్డులు పెట్టినప్పటికీ ఫలితం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ ఆవరణలోకి ప్రవేట్ కార్లు, ఆటోలు ఇతర వాహనాలు రాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఖోఖో ప్రపంచ కప్ మహిళా విజేతగా భారత జట్టు

**-శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ సీనియర్ ఖోఖో అథ్లెటిక్ క్రీడాకారుడు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం.**





**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 19, (తరంగాలు)**
దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఖోఖో తొలి ప్రపంచ కప్ విజేతగా మహిళా భారత్ టీమ్ గెలవడం పట్ల ఆనందం వ్యక్తం చేసినమహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ జాతీయ సీనియర్ ఖోఖో అథ్లెటిక్ క్రీడాకారుడు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన ఖోఖో క్రీడలో నేడు అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ కప్ లో 23 దేశాలు పాల్గొనగా తొలిసారి జరిగిన మహిళల ప్రపంచ కప్ లో అద్భుతమైన ప్రతిభ చూపించి నేడు ఫైనల్ లో నేపాల్ జట్టును 78-40 తో ఓడించి విశ్వ విజేతగా నిలవడం గొప్ప విషయమని ఇది భారతీయులు అందరికి గర్వకారణమని యావత్ క్రీడా లోకానికి మరిచిపోలేని రోజు అని అన్నారు.

# క్రీడలతో ఉల్లాసం..

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, 19జనవరి,(తరంగాలు):**
ఆటలతో శారీర ధృఢత్వం పెరుగుతుందని, పని విధానాలలో పడి ఆటలకు పాటలకు దూరమైన పరిస్థితుల నుండి బయటపడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. కొత్తగూడెం రిపబ్లిక్ డే సందర్భంగా పురస్కరించుకొని కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం రామవరం సాధన గ్రౌండులో క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఆటల పోటీల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడల వల్ల నూతన ఉత్తేజం కలుగుతుందన్నారు. కోర్టు కుటుంబంలోని సభ్యులు అందరూ కలిసి విధంగా క్రీడలు ఆడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో స్నేహం సైతం పెంపొందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కే.శిరీష, వి.శివానాయక్, న్యాయవాదులు పలివెల సాంబశివరావు, పోసాని రాధాకృష్ణమూర్తి, అణుబ్రోలు రాంప్రసాదరావు, గాజుల రామమూర్తి, పాతూరి పాండురంగ విటల్, అరకాల రవికుమార్, వి.రామకృష్ణ, నాగరాజు, పప్పుల ప్రసాద్, దొడ్డ ప్రసాద్, మెండు రాజమల్లు, ఉప్పు అరుణ్, గడిపల్లి మహేశ్వరరావు, యు.సునీల్, కాసాని రమేష్, రమేష్, ఎండి.సాదిక్ పాషా, దొడ్డ సమంత్, సంకుబాపన అనుదీప్, వేముల మధుకర్, రావిలాల రామారావు, కార్తీక్, దేవదాస్,ఎస్.రామారావు, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, దీకొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల సారథి సిపిఐఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం**




**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):**
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని 25 న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ ఆదివారం రోజున చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతు సిపిఎం ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. సిపిఐఎం జాతీయ గుర్తింపు కలిగిన పార్టీ నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక సామాజిక అంశాలు కార్మిక కర్షక పేదలు మహిళలు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో అనేక ప్రజా సమస్యలపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఈ సభ జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్,టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య,మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి ,ఎస్కె హైమద్,ఎస్కె అహ్మద్, లింగారెడ్డి, జి స్వామి, కె సోమ్మయ్య, కాల్వల రాములు, ఈ కిష్టయ్య, బిక్షపతి, మొగిలిపాక చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరులో లయన్స్ క్లబ్ మరియు సూర్య క్లబ్ సంయుక్తంగా ఉచిత హెల్త్ క్యాంప్



**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఆదివారం నాడు ప్రముఖ వ్యాపార వేత్త,పద్మశాలి గ్రామశాఖ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ జనగామ,కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ సూర్య సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. టంగుటూరు గ్రామ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం న్యూరో, జనరల్,స్కిన్,యురాలజిస్ట్,గైనకాలజిస్ట్, పిల్లలకు సంబంధించిన వైద్య బృందం వారు.పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన సలహాలను సూచనలను అందజేశారు.ఉచితంగా బీ.పీ మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ సంధర్బంగా ఎం.పీ.టి.సి జూకంటి అనురాధ అనిల్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించి మందులు అందించినందుకు లయన్స్ క్లబ్ జనగామ,కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ సూర్య వారికి మరియు పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మి నారాయణకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ముమ్ముందు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలనీ కోరారు.

# ఇరుకుటుంబాలను పరామర్శించిన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఇటీవల కొత్తపెల్లి అబ్బయ్య మరియు కొమర్శెట్టి శంకరయ్యలు మరణించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు కోరె భిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జల శంకరయ్య, పల్లెపాడు సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, ఆకుల వెంకయ్య, లక్కర్స్ సత్యనారాయణ, మాజీ వార్డ్ మెంబర్ గజ్జెల్లి పరశురాములు, వడ్డెబోయిన సుధాకర్, మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, మచ్చ నాగేష్,ఇందూరి దశరథ, నెల్లుట్ల నరేష్, జంపాల మచ్చగిరి, సుంకర రాములు, కొత్తపెల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సింగారం మాజీ ఉపసర్పంచ్ మందుల రామయ్య మృతి

## సంతాపం తెలిపిన గోద శ్రీరాములు



**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండలం సింగారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మందుల రామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు సంతాపం తెలిపి నివాళు లర్పించారు. రామయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్షపతి, పంజాల చంద్రమౌళి, పంజాల ఆంజనేయులు, మల్లేశం, మారుపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోత్నక్ జ్యోతి పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కుడుదల నగేష్



**ఆలేరు ఆర్సీ, జనవరి 19(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు భువనగిరి మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్ ప్రోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి జ్యోతి మరణించినందున ప్రోత్నకు జ్యోతి పార్థీవదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదల నగేష్. అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

-గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
-గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ
-రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
-జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జనవరి 19,(తరంగాలు న్యూస్):** అర్హులందరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఇందుకుగాను గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని, గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టాలని,రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు.రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్ గ్రామ సభలపై ఆదివారం అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన సీఈఓ నాగలక్ష్మి ఆర్ డి ఓలు తహసీల్దార్ లు వ్యవసాయ శాఖ అధికారి సివిల్ సప్లై ఎంపిడిఒ వ్యవసాయ అధికారులు ఎంపీవోలు మున్సిపల్ కమిషనర్ లతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారుల సందేహాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తీర్చడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల మాదిరిగానే గ్రామ సభలను నిర్వహించాలని ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీలో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక)సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు.ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ రెపటి లోగా పూర్తి చేయాలని గ్రామ సభలో కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ ద ఫ్యామిలి నంబర్ పేర్లు ఆధార్ నెంబర్ మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలన్నారు. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవచ్చు అని పేర్కొన్నారు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం







-వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట,19జనవరి,తరంగాలు :** పల్లెల్లో నివసించే ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సదుద్దేశ్యంతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలంలోని బొక్కల గూడెం (వెంకట్రావు పల్లె ) గ్రామంలో ఎస్ఎల్ఐటీ, అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో సుమారు 2 లక్షల రూపాయల వ్యయంతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,యువజన కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలు పాటిస్తూ పే బాక్ టు సొసైటీ అనే నినాదంతో కంపెనీ ఎస్-ఎల్ఐటీ,అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం వారు కంపెనీ ఎంప్లాయ్ అందరు ఒక గొప్ప ఆలోచన తో పల్లెలో ఉండే ప్రజలకు సచ్ఛమైన మంచి నీరు అందించాలనే సదుద్దేశంతో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు అందరికి అభినందించి అలాగే గ్రామంలో ఉన్న చిన్నచిన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తానన్నారు.అనంతరం కంపెనీ యాజమాన్యం వారిని ఎంప్లాయ్ లను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించారు.తదనంతరం కంపెనీ యాజమాన్యం వారు ఎంప్లాయిస్ అందరూ కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు ను శాలువాతో ఘనంగా సత్కరించారు.వాటర్ ప్లాంట్ దాతలుగా శివకవి సంతోష్ మమత,శివకవి లింగమ్మ చంద్రయ్య,సందీప్ ప్రత్యూష,సద్దుల రాఘవేందర్ శ్రీలత,కొంతల వంశీ వరప్రసాద్ రెడ్డి, వెలుకుర్తి నవీన్,ఒంటెల సన్నీ రెడ్డి,వంశీకృష్ణారెడ్డి, రిషికేశ్ రెడ్డి,అక్కల హంసిక,గొల్ల మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య,ఐనవోలు దేవస్థాన చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ చోటు,జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్,ఏఎంసీ డైరెక్టర్ మండల మహిళ అధ్యక్షురాలు కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి,వర్ధన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్,వర్ధన్నపేట కౌన్సిలర్ సమ్మెట సుధీర్, టెంపుల్ డైరెక్టర్ బండ సరిత,మడత శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆకులపెల్లి కుమార్,మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ అక్బర్,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు చిదుముల్ల భాస్కర్,కాంటెస్టడ్ ఎంపీటీసీ రాములు, గుంటి కుమారస్వామి,మైదం బుచ్చిమల్లు, మాజీ ఎంపీటీసీ సూరారాపు నిరంజన్, అకులపెల్లి చేరాలు,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండీ వలిపాషా,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల,గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యకాంతం తల్లిని పరామర్శించిన..





**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట,19జనవరి,తరంగాలు :** యువజన కాంగ్రెస్ నాయకుడి తల్లిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. వర్ధన్నపేట మండలంలోని బొక్కల గూడెం (వెంకట్రావు పల్లె ) గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యకాంతం తల్లి కుల్ల అరుణకు ఇటీవల క్రిడ్నీ ఆపరేషన్ అవ్వగా ఆదివారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు, యువజన కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కేర్ దిలీప్ రాజ్ లు బాధితురాలి నివాసానికి చేరుకొని ఆమెను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాను ప్రసాద్,బొక్కల గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండీ వలిభాష,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముళ్ళ భాస్కర్,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సన్మానాలు, సలాములు కాదు మున్సిపల్ కార్మికుల జానెడు కడుపు నింపండి.











**-ఇల్లందు మాజీ ఎమ్మెల్యేలిగుమ్మడి నరసయ్య**

**మహబూబాబాద్ బ్యూరో జనవరి 19 (తరంగాలు)** పట్టణాలను సుందరంగా మార్చుతున్న మున్సిపల్ కార్మికులకు పాలకులు సన్మానాలు చేయడం, సలాములు కొట్టడం కాదు వాళ్ల కుటుంబాన్ని పోషించుకోవడానికి కనీస వేతనం అమలు చేయాలి అని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే యూనియన్ గౌరవ అధ్యక్షులు గుమ్మడి నర్సయ్య ప్రభుత్వానికి హితవు పలికారు.తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (రి నెం హెచ్ -96 అనుబంధం టి యు సి ఐ) రాష్ట్ర రెండవ మహాసభలు ఆదివారం నిర్వహించారు. కొత్త కూరగాయల మార్కెట్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ నెహ్రూ సెంటర్ ప్రభుత్వ హాస్పిటల్ సెంటర్ మీదుగా పేరాల కట్టయ్య భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షుడు జి.రామయ్య జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభకు జి రామయ్య అధ్యక్షత వహించగా గుమ్మడి నర్సయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ప్రారంభోపన్యాసం చేశారు. వక్తలు గా టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షుడు వి క్రిష్ణ, టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రవీణ్‌లి లు ప్రసంగించారు.గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రాజకీయ నాయకులు కార్మికులను ఓటు బ్యాంకు గా మాత్రమే చూస్తున్నారని కార్మికులను మనుషులుగా చూసి కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్ 129 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, కార్మికులు ఉన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడే వారే మున్సిపల్ కార్మికులన్నారు. ఇలా ప్రజల కోసం పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం గత పాలకవర్గాల తప్పిదమన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వవలసి ఉండగా కేవలం 15,600 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నది అన్నారు మేడే కానుక కేవలం శానిటేషన్ కార్మికులకే ఇవ్వటం ఇంజనీర్ విభాగం వాటర్ సప్లై కార్మికులకు మేడే కానుక ఇవ్వకపోవడం కరోనా కష్టకాలంలో కూడా పారితోషకం 5,000 వేల రూపాయలు,వాటర్ సప్లై కార్మికులకు ఇవ్వకుండా వివక్ష చూపిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వాటర్ సప్లై కార్మికులందరికీ కూడా మేడే కానుక ప్రకటించిన వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ లో జరిగే మున్సిపల్ రెండో మహాసభ పేరాల కట్టయ్య భవన్ లో మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు.టీయూసీఐ రాష్ట్ర నాయకులు కిరణ్,యాకుబ్ షావళి, మల్లేశం, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం తో పాటు యూనియన్ నాయకులు నారాయణ కిరణ్ మహేందర్ గురువయ్య నారాయణ వెంకటేశ్వర్లు కుమార్ యాదమ్మ భూలక్ష్మి నాగమ్మలి తదితరులు ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 మున్సిపాలిటీ ప్రతినిధులు హాజరయ్యారు..

# బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు వెంటనే విడుదల

**-లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 19 (తరంగాలు)** జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో సెంటర్ లో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన జాతికి చెందిన విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. వారికి సంబంధించిన రియంబర్స్మెంట్ దాదాపు మూడు సంవత్సరాల నుండి నిధులు విడుదల చేయడం లేదు. కనుక నిరుపేద గిరిజన జాతికి చెందిన విద్యార్థుల నుండి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఫీజులు వసూలు చేస్తున్నారు ఈ ఫీజులు కట్టలేక గిరిజన నిరుపేద విద్యార్థులు విద్యనభ్యసించడానికి దూరమయ్యే అవకాశం ఉంది. కనుక ఈ ప్రజా తెలంగాణ ప్రభుత్వం, మంత్రులు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో వెంటనే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీంకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేసి గిరిజన నిరుపేద విద్యార్థులకు విద్యను కొనసాగించే విధంగా ఆదుకోవాలని కోరారు. లేని ఎడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బంజారా మిషన్ ఉపాధ్యక్షుడు ప్రసాద్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ యువజన అధ్యక్షుడు ధారావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను ముఖ్యమంత్రి కాపాడుకుంటారు

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**మహబూబాద్,జనవరి 19,తరంగాలు :** ఉద్యమకారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాపాడుకుంటారని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లాలో ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యమకారుల త్యాగాలతో తెలంగాణ వచ్చి గడిచిన 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా భోగభాగ్యాలు అనుభవించిన కేసీఆర్ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించి , పట్టించుకోకపోవడం చాలా దారుణం అన్నారు . కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పెద్ద పీట వేయటమే కాక వాటన్నిటిని అమలుపరచాలని ముఖ్యంగా ఇంటి స్థలాలు ఇళ్ల విషయంలో ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని మరియు అన్ని రకాలుగా ప్రాధాన్యమిచ్చి ఆదుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని,మంత్రులు పొన్నం ప్రభాకర్ ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు వివిధ మంత్రులను కూడా కలిసి ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీని వేయాలని కోరడం జరిగింది . వారు కూడా ముఖ్యమంత్రి కి ఉద్యమకారుల కమిటీ విషయము మరియు వివిధ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు . కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల సంక్షేమ కమిటీ వేయడము మరియు సమస్యలను పరిష్కరిస్తారని పూర్తి విశ్వాసము ఉందని ఉద్యమకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్రం లోని 33 జిల్లాల అధ్యక్షులు కమిటీ సభ్యులు ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు పేరుపేరునా తెలంగాణ ఉద్యమాభినందనలు రామకృష్ణ తెలియజేశారు.

# నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు


**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదా**



**వరంగల్ ప్రతినిధి ,19 జనవరి, తరంగాలు :** జనవరి 20వ తేదీ (సోమవారం)వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు సర్వే ప్రక్రియలో, ఈ నెల 21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో జిల్లా,మండల స్థాయి అధికారులు నిమగ్నమై ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేసినట్లు,ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

# చుంచు స్వరూప మృతదేహానికి నివాళులర్పించిన

**పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ**



**పాలేరు ఆర్సీ .19 జనవరి (తరంగాలు).** తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిమ్మకపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ చుంచు కోటయ్య సతీమణి చుంచు స్వరూప. గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, వారి సగృహానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరపున మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్ర వెంకన్న , పత్తి నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రమేష్ ,కుమ్మరి కుంట్ల నాగరాజు, గుగ్గిల అంబేద్కర్, సిరిగద్దె ఉపేందర్ , ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి




కేసముద్రం,జనవరి 19, (తరంగాలు)
ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పై మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో అతనిపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కేసముద్రం ఏ ఎస్ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి అన్న మాటలు వివిధ దినపత్రికల లో చూడడం జరిగిందని, అట్టి వ్యాఖ్యలను ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నరని,ఎస్సీ ఎస్టీ ,బీసీ ,మైనార్టీ ,ఓసి ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ఇస్తున్న తరుణంలో ఎస్సీ కమిషన్లు కూడా ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నధని తెలిపారు. కానీ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి మందకృష్ణ మాదిగ పై అనుచిత మాటలు కొట్టి చంపుతామని బెదిరిస్తున్నాడని, వర్గీకరణ కోరేవారిని బహిష్కరించాలంటూ అనుచిత వాక్యాలు పలికారన్నారు.కాబట్టి అతనిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల కమిటీ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు మాదిగ ,ఎంఎస్పి జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్, మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎక్సైజ్ శాఖ

-160 కిలోల బెల్లం పట్టివేత, ఒక స్కూటీ సీజ్





కేసముద్రం, జనవరి 19, (తరంగాలు)
తెలంగాణ: గుడుంబా ను నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఆదివారం గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం బ్రహ్మం గారి గుడి తండా శివారులో రూట్ వాచ్ నిర్వహించి ఒక స్కూటీ, ఐదు లీటర్ల నాటు సారాయి, 160 కిలోల బెల్లం, 20 కిలోల పట్టికను సీజ్ చేయడం జరిగింది.ఈ దాడులలో ఒక కేసు నమోదు చేసి ఇద్దరినీ అరెస్టు చేయడం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్. బిక్షపతి తెలిపారు.అనంతరం గూడూరు మండలం గోవిందాపురంలో సారా కేంద్రాలపై దాడులు నిర్వహించి 5 లీటర్ల నాటు సారాయి 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ బిక్షపతి మాట్లాడుతూ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమల్ హాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై,నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచమని నాటు సారా తయారు చేసిన,అమ్మిన, కొనిన, నాటు సారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం,పట్టిక చక్కర,ఈస్టు లను అక్రమంగా రవాణా చేసినా,నిలువ చేసిన చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తూ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామని, చట్టపరంగా చర్యలు తీసుకోనున్నామని తెలిపారు.ఈ దాడులలో గూడూరు ఎస్సై రాజేశ్వరి,సిబ్బంది పాల్గొన్నారు.

## నల్గొండ రైతు మహాధర్నాను జయప్రదం చేయండి



మఠంపల్లి, జనవరి 19,తరంగాలు
కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పాలనను నిరసిస్తూ నల్గొండ పట్టణంలో ఈ నెల 21జరిగే రైతు మహాధర్నా ను జయప్రదం చేయాలని బి ఆర్ ఎస్ మఠంపల్లి మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమలు కానీ హామీలను ప్రటించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్నివిధాలుగా మోసంచేసిందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్కటీ కూడా అమలు చేయలేదని అన్నారు. ఈనెల 21న నల్గొండ లో క్లాక్ టవర్ సెంటర్ లో జరిగే రైతు మహాధర్నాకు పార్టీ శ్రేణులు తరలి రావాలని ఈ మహా ధర్నా కు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కె టి ఆర్ ముఖ్య అతిధిగా హాజవుతున్నారని అన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట









-బల్దియా ఉద్యోగుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,మేయర్ గుండు సుధారాణి

వరంగల్ ప్రతినిధి,19 జనవరి,తరంగాలు:
ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ రెడ్డిపురం గ్రామ శివారు లోని టివిఎస్ఎస్ గ్రౌండ్ లో బల్దియా ఉద్యోగులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ పోటీలను నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ గుండు సుధారాణి సరదాగా కాసేపు క్రికెట్ ఆట ఆడి ఉద్యోగస్తులకు ఉత్సాహ పరిచారు. అనంతరం డిఆర్ఎఫ్,హార్టికల్చర్,టౌన్ ప్లానింగ్ టీమ్స్ లను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తు క్రీడకార్లకు ప్రోత్సాహకాలు అందిస్తూ ఒక్క ఫుట్ బాల్ క్రీడాకారిణిగా మక్కువ చూపుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపరిెంట్ ఆనంద్, ఉద్యోగస్తులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై మూడు జిల్లాల తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర విజయవంతం







-రాష్ట్రవ్యాప్తంగా మానుకోటకు భారీగా తరలి వచ్చిన 33 జిల్లాల ఉద్యమకారులు.
-ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు.
-కవులకు,కళాకారులకు,రచయితలకు అందిస్తున్నట్లు మాకు కూడ పించన్,ఇంటి స్థలంతో పాటు అన్ని ప్రభుత్వ పథకాలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.

మహబూబాబాద్ బ్యూరో జనవరి 19 (తరంగాలు)



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం దేవాలయం నుండి కోర్టు వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వరకు ముప్పై మూడు జిల్లాలోని 1000 మందితో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర విజయవంతం. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పార్లమెంట్ కన్వీనర్ ధరంసోత్ నారాయణ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ జిల్లా ఉద్యమ కారుల ఫోరం గౌరవ సలహాదారులు శంతన్ రామరాజు,కమ్మ గానీ కృష్ణ మూర్తి,గుంజ హనుమంతు,సిరి పురం వీరన్న,చిత్తారి సోమన్న,రాం నాయక్, ఇనుగుర్తి సుధాకర్,భూక్యా రమేష్,రాములు నాయక్,హాజరయ్యారు. అనంతరం నారాయణ్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.గత సర్కార్ ఉద్యమ ద్రోహులను అందళమెక్కించి ఉద్యమకారులను పాతాళానికి నెట్టిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులను గుర్తించి గౌరవించిందన్నారు.ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతి ఉద్యమకారునికి 250గజాల ఇంటి జాగాతో పాటు ప్రభుత్వ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీగా ఉద్యమకారులకు న్యాయం చేసిన పార్టీగా చరిత్రపుటల్లో కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు.జూన్ రెండు నాటికి ప్రభుత్వ హామీని నిలబెట్టుకుంటుందని ఆకాంక్షించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో తెలంగాణ ఉద్యమరులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రభుత్వ హామీలను త్వరగా అమలు పరచాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ కళాకారులకు,రచయితలకు ఇచ్చినట్లుగా మా ఉద్యమ కరులకు కూడా సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర 33 జిల్లాల అధ్యక్షులు పొతి రెడ్డి జ్యోతి,సురేందర్, రజనీకాంత్,యం డి.అక్బర్, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలను విజయవంతం చేయాలి

-మహా శివరాత్రి సందర్భంగా భారతీయ నాటక కళా సమితి ఆధ్వర్యంలో నాటిక పోటీలు



వర్ధన్నపేట,19జనవరి,తరంగాలు :
భారతీయ నాటక కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను విజయవంతం చేయాలని కళా సమితి అధ్యక్షులు మహమ్మద్ అప్సర్ కోరారు.ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని భారతీయ నాటక సమితి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుల సమీక్షా సమావేశంలో కళా సమితి అధ్యక్షులు మహమ్మద్ అప్సర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించబోయే నాటిక పోటీలను విజయవంతం చేయడానికి సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా కార్యవర్గ సభ్యులు హాజరై పలు సూచనలు, సలహాలు నాటకాలకు సంబంధించి కార్యక్రమాలపై చర్చించుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో కార్యక్రమంలో కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సమ్మెట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తుమ్మల యాకయ్య,ప్రధాన కార్యదర్శి ఈగ సాంబయ్య, పెద్దూరి సంజీవరావు, కార్యవర్గ యుగంధర్, సభ్యులు సుధీర్,రాజు,శ్రీధర్,సతీష్,తదితరులు పాల్గొన్నారు.